మున్సిపల్ కమిషనర్ బదిలీ

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వ్యాప్తంగా పలువురు మున్సిపల్ కమిషనర్లకు స్థానచలనం కల్పిస్తూ శనివారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ ఎండీ ఖమర్ అహ్మద్ బదిలీ అయ్యారు. ఆయనను నిర్మల్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేశారు. అక్కడ కమిషనర్‌గా పనిచేస్తున్న సీవీఎన్ రాజును ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



పొగమంచుతో కప్పబడి ఉన్న జాతీయ రహదారి

పెరుగుతున్న చలి

- ఆదిలాబాద్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు

7లో



బూజు, పురుగులు పట్టిన రాగి పౌడర్ బస్తా

అధ్వానంగా ఝరిపూనగూడ ఆశ్రమ పాఠశాల

- నీళ్ల పప్పు.. తినకలేక విద్యార్థుల అవస్థలు

7లో



ఆటోలో పత్తిని తీసుకుని వచ్చిన రైతులు

దళారుల దోపిడీ

- నష్టపోతున్న పత్తి రైతులు

6లో

నో పర్మిషన్!

- ఏజెన్సీలో కొత్తగా నిర్మాణాలను చేపట్టవద్దంటూ ఆదేశాలు
- ఇంటి యజమానులకు గ్రామ పంచాయతీ నోటీసులు
- పెసా చట్టం అమలుకు అధికారుల చర్యలు
- ఏజెన్సీ గ్రామాల్లో గిరిజనేతరుల అయోమయం



గ్రామ పంచాయతీ జారీ చేసిన నోటీసు

ఆదిలాబాద్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీ పరిధిలోని గ్రామాల్లో కొత్తగా నిర్మించే నిర్మాణాలకు అనుమతులు లేవంటూ అధికారులు స్పష్టం చేస్తున్నారు. పెసా చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు స్థిర నివాసం ఉండేందుకు అవకాశమే లేదంటున్నారు. దీంతో ఏజెన్సీ గ్రామాలలోని గిరిజనేతరుల పరిస్థితి ఆందోళనకరంగా కనిపిస్తుంది. ఇటీవల జరిగిన జైనూరు సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం ఏజెన్సీలో పెసా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే జిల్లాలోని ఏజెన్సీ మండలాలైన గాదిగూడ, నార్నూర్, ఉట్నూర్, ఇంద్రవెల్లి, ఇచ్చోడ, సిరికొండ, బజార్‌హత్నూర్, బేల మండలాల్లో కొత్తగా చేపట్టే నిర్మాణాలకు అధికారులు అనుమతులు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. ఇటీవల ఇంద్రవెల్లి మండలంలోని ఓ నిర్మాణాన్ని కూల్చివేయడంతో వివాదానికి దారితీసింది. ఉమ్మడిజిల్లాలో32 మండలాల్లో 412 ఏజెన్సీ గ్రామాలు ఉన్నట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తోంది. ఆదిలాబాద్ జిల్లాలో 468 గ్రామ పంచాయతీలకు గాను 248 గ్రామ పంచాయతీలు ఏజెన్సీ ప్రాంతంలోనే ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉమ్మడి జిల్లాలో 2లక్షల 35వేల మంది ఆదివాసీ గిరిజన జనాభా ఉండగా 3లక్షల 48వేల మంది గిరిజనేతరులు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి.

యజమానులకు నోటీసులు

ఏజెన్సీ గ్రామాల్లో కొత్తగా ఇంటి నిర్మాణాలు చేపడుతున్న యజమానులకు పంచాయతీ అధికారులు నోటీసులు ఇవ్వడం వివాదాస్పదంగా మారుతోంది. తరతరాలుగా ఏజెన్సీలో నివసిస్తున్న వారికి నిర్మాణాలు చేపట్టవద్దంటూ అధికారులు నోటీసులు ఇవ్వడం చర్చనీయంశంగా మారింది. ముఖ్యంగా ఉట్నూర్, ఇంద్ర వెల్లి, నార్నూర్ మండలాల్లో పలువురు ఇంటి యజమానులకు ఇ ప్పటికే నోటీసులను జారీచేశారు. దీంతో పలు నిర్మాణాలు అర్థాంతరంగానే నిలిపివేశారు. ఇప్పటికే లక్షల రూపాయలు ఖర్చు పెట్టి ఇంటి నిర్మాణాలను చేపట్టిన అధికారులు అడ్డుచెప్పడంతో అయోమయ పరిస్థితులు నెలకొంటున్నాయి. 1970కి ముందే ఏజెన్సీలో నివాసం ఉంటూ కుటుంబ సభ్యుల అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలను చేపట్టడం ఎలా చట్ట విరుద్ధమవుతుందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అయితే ఏజెన్సీలో పెసా చట్టం, 1/70 చట్టం అమలులో ఉండడంతో కొత్తగా చేపట్టే నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం సాధ్యం కాదని అధికారులు పేర్కొంటున్నారు. గతనెల రోజులుగా ఏజెన్సీ గ్రామాలలో జారీచేస్తున్న నోటీసులతో గిరిజనేతరులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వమే తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

ఏజెన్సీ చట్టాలు ఇలా..

ఏజెన్సీ ప్రాంతంలోని 5వ షెడ్యూల్‌లో ఆర్టికల్ -244 (1), 13(3) ప్రకారం గ్రామసభ, ఆర్టికల్ 19 (5) ప్రకారం గిరిజనుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. గిరిజనేతరుల వైవిద్యం, వ్యాపారం, ప్రసంగం పై పూర్తి నిషేదం ఉంటుంది. అలాగే 1/70 చట్టం ప్రకారం 1970 ఫిబ్రవరి 3 తర్వాత మిగతా 6వ పేజీలో...



ఆదివాసీలకు మేం వ్యతిరేకం కాదు

- నాగోరావుజాడే (గిరిజనేతరుల సంఘం జిల్లా అధ్యక్షుడు)

ఆదివాసీలు ఏజెన్సీ చట్టాలకు మేం వ్యతిరేకం కాదు. ఆదివాసీలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది. కానీ షెడ్యూల్ ఏరియా నిర్ణయం సక్రమంగా జరుగలేదు. 1950లో చేపట్టిన షెడ్యూల్ ఏరియా నిర్ణయంలో ఎన్నో లోపాలు ఉన్నాయి. వాటిని సవరించి గిరిజనేతరులకు న్యాయం చేయాలి. 1970 కంటే ముందు నివాసం ఉన్న వారికి ఇంటి నిర్మాణం చేసుకునేందుకు వీలు కల్పించకపోవడం సరైందికాదు. ప్రభుత్వమే ప్రత్యామ్నయం ఆలోచించి గిరిజనేతరులకు న్యాయం చేయాలి.



గిరిజనేతరులకు నోటీసులు ఇస్తున్నాం.

- మోతిరాం (గ్రామ పంచాయతీ కార్యదర్శి, నార్నూర్)

ఏజెన్సీలో 1/70 యాక్ట్, పెసా చట్టం అమల్లో ఉంది. దీంతో గిరిజనేతరులు ఇంటి నిర్మాణాలు చేపట్టుకునేందుకు అనుమతులు ఉండవు. ఇప్పటికే ఆదివాసీలు ఫిర్యాదు చేయడంతో చర్యలు చేపడుతున్నాం. నార్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలో 5 ఇంటి యజమానులకు నోటీసులు ఇవ్వడం జరిగింది. ఇక ముందు ఎలాంటి కార్యకలాపాలు చేపట్టాలన్న గ్రామ పంచాయతీ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

రక్తదాన శిబిరానికి భారీ స్పందన : జిల్లా ఎస్పీ

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 26 (ఆంధ్రజ్యోతి) : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నాలుగు చోట్ల రక్తదాన శిబిరాలను ఏర్పాటు జరిగిందని, ఈ రక్తదాన శిబిరానికి భారీ ఎత్తున స్పందన లభించిందని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఐపీఎస్ తెలిపారు. శనివారం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. తదుపరి అమరవీరుల స్థూపం చిత్రపటానికి పూలతో నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా ఉట్నూర్, ఇచ్చోడ, బోథ్, ఆదిలాబాద్ హెడ్ క్వార్టర్స్‌లో రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రక్తదాన శిబిరాలలో దాదాపు జిల్లా వ్యాప్తంగా 250 యూనిట్ల పోలీసులు, ప్రజలు, ఔత్సాహికుల రక్తాన్ని రిమ్స్ బ్లడ్ బ్యాంకుకు అందజేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ స్వయంగా రక్తదానాన్ని చేయడంతోపాటు సోదరుడు డాకర్ జిలాని, మిత్రుడు వికాస్ ఐఆర్ఎస్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, ఒకప్పటి పోలీసులు చేసే విధులపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలు పోలీసుల మధ్య సత్సంబంధాలను మెరుగుపర్చుకోవాలని ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. వృత్తి రీత్యా పోలీసులు డాక్టర్లు ఉన్నతమైన వ్యక్తిత్వం భావాలు కలవాలని వారిని ప్రజలు గౌరవించాలని సూచించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో పోలీసులు డాక్టర్లు ముఖ్య పాత్ర పోషిస్తూ విధులు నిర్వర్తించడం జరిగిందని గుర్తుచేశారు.



రక్తదానం చేస్తున్న జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఐపీఎస్

విశ్వకర్మ పథకాన్ని వినియోగించుకోవాలి

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్



సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 26 (ఆంధ్రజ్యోతి) : కుల వృత్తుదారులకు ఉపాధి కల్పించాలని గొప్ప ఆలోచనతోనే ప్రధానమంత్రి మోడీ పీఎం విశ్వకర్మయోజన పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. పీఎం విశ్వకర్మ పథకంలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్‌లో శనివారం సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. దళారుల ప్రమేయం లేకుండా పీఎం విశ్వకర్మ పథకాన్ని కేంద్రం అమలు చేస్తుందని, పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఎం విశ్వకర్మ సుధాకర్, శ్యామల, భారతీయ జనతా పార్టీ ఆదినాథ్, లాలామున్న, సంజు, గుంటా సురేష్, పద్మ, కృష్ణ, దశరథ్, నరేష్ పాల్గొన్నారు.

జ్వరంతో విద్యార్థిని మృతి

- ఆదివాసీ సంఘాల ఆందోళన





మడావి గంగోత్రి (ఫైల్), రాతపూర్వకంగా రాసి ఇచ్చిన అధికారి

ఇంద్రవెల్లి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మృతిచెందిన ఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. తోటి విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు తెలిపిన వివరాల ప్రకారం.. మడావి గంగోత్రి (14) మండల కేంద్రంలోని స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో తొమ్మిదోతరగతి చదువుతోంది. శుక్రవారం పాఠశాలలో నిర్వహించి పరీక్షలు రాసింది. సాయంత్రం సమయంలో విద్యార్థిని జ్వరంతో పాటు విరేచనాలు కావడంతో శనివారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులసూచన మేరకు ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఏజెన్సీ జిల్లా వైద్యాధికారి కుడ్మేత మనోహర్ పాఠశాలను సందర్శించి, విద్యార్థినులతో మాట్లాడారు. విద్యార్థిని స్వగ్రామం వాల్గోడకు మృతదేహాన్ని తీసుకొని వస్తున్నారని సమాచారం అందుకున్న ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకులు జైత్రంతండా గ్రామసమీపంలో ఐటీడీఏ ఏటీడబ్ల్యూవో క్రాంతికుమార్‌ను వాహనాన్ని అడ్డుకున్నారు. పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యమే కారణమంటూ ఆందోళన చేశారు. విద్యార్థిని జ్వరం వస్తే ఒక్క రోజులో ఎలా చనిపోయిందని నిలదీశారు. అక్కడికి చేరుకున్న ఉట్నూర్ సీఐ మొగిలి, ఎస్సై దుబ్బాక సునీల్ ఆదివాసీ సంఘాల నాయకులు సర్దిచెప్పారు. ఐటీడీఏ ఏటీడబ్ల్యూవో క్రాంతికుమార్ మాట్లాడుతూ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తాని హామీనిచ్చారు. రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. చివరకు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఐటీడీఏ ద్వారా రెండు లక్షల సబ్సిడీ రుణం మంజూరు చేస్తామని రాతపూర్వకంగా రాసి ఇచ్చారు.

పాఠశాలను సందర్శించిన శిక్షణ సివిల్స్ అధికారులు



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 26 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ఉర్దూ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలను శిక్షణ సివిల్స్ అధికారులు మున్సిపల్ కమిషనర్ ఎండీ ఖమర్అహ్మద్‌తో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలను కమిషనర్ శిక్షణ సివిల్స్ అధికారులకు వివరించారు. అంతకు ముందు పాఠశాలలో వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి వారు మధ్యాహ్న భోజనం చేశారు. వారి వెంట కౌన్సిలర్ యెనగంటి ప్రకాష్, లైజన్ అధికారి పన్నాలాల్, వార్డు ఆఫీసర్ పాషా, మెప్మా టీఎంసీ భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

వార్డుల్లో క్షేత్రస్థాయిలో పర్యటించిన శిక్షణ సివిల్స్ అధికారులు

ఆదిలాబాద్‌లోని పలు వార్డుల్లో శిక్షణ సివిల్స్ అధికారులు శని వారం పర్యటించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులపై ఆరాతీసి, స్థానికుల అభి ప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల ద్వారా వార్డుల్లో చేప ట్టిన అభివృద్ధి కార్య క్రమాలను వారికి అధికారులు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు ఉన్నారు.

మా పై వివక్ష చూపొద్దు



నిరసన తెలుపుతున్న బెటాలియన్ కుటుంబసభ్యులు



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న కుటుంబసభ్యులు

- పోలీసులందరూ ఒక్కటే..
- బెటాలియన్ కుటుంబ సభ్యుల ఆందోళన

ఆదిలాబాద్‌అర్బన్, అక్టోబరు26 (ఆంధ్రజ్యోతి) : ఒకే పోలీసు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఆదిలాబాద్‌రూరల్ మండలం యాపల్‌గూడ సెకండ్ పోలీసు బెటాలియన్ కుటుంబసభ్యులు ఆందోళన చేపట్టారు. పోలీసు శాఖలో పని చేసే ప్రతి ఉద్యోగిని ఒకే విధంగా పరిగణించాలి తప్ప ఏఆర్, సివిల్, బెటాలియన్‌ల పేరుతో విడదీసి ఉద్యోగుల జీవితాలతో ఆటాడుకోవద్దని ఆదిలాబాద్ పోలీసు బెటాలియన్ పోలీసులు, వారి కుటుంబసభ్యులు నిరసన తెలిపారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈ విషయంపై ఆయా జిల్లాల్లో బెటాలియన్ పోలీసులు, వారి కుటుంబసభ్యులు నిరసనలు తెలుపగా శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చౌరస్తాలోను తమ పట్ల వివక్ష చూపొద్దని నిరసన తెలిపారు. ఈ శాఖలో పనిచేసే వారంతా పోలీసులేనని, వారిని పోలీసులుగానే పరిగణించాలని కోరారు. ఈ మేరకు బెటాలియన్ పోలీసులు, వారి కుటుంబసభ్యులు కలిసి తమను కూడా పోలీసులుగానే పరిగణించాలని, తమ జీవితాలతో చెలగాటం ఆడుకోవద్దని నినాదాలు చేశారు. పోలీసులతో సమానంగా విధులు నిర్వహిస్తూ బెటాలియన్ పోలీసులు ఎంతో విసిగెత్తిపోతున్నారని వారి కుటుంబసభ్యులు వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఏఆర్, సివిల్, బెటాలియన్‌ల పేరుతో విడదీయకుండా, వివక్ష చూపకుండా ఏక్ పోలీసుగా పరిగణించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఆందోళన చేయవద్దని పోలీసులు వారికి సూచించినా వినకపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో ఆందోళన విరమించాలని వారిని పక్కకు తప్పించగా బెటాలియన్ పోలీసులు, వారి కుటుంబసభ్యులతో పోలీసుల మధ్య స్వల్పతోపులాట చోటు చేసుకుంది. అనంతరం ఆందోళన సద్దు మణిగింది.

మీ సేవా నిర్వాహకుడిపై ఫిర్యాదు

తాంసిరూరల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మీ సేవా నిర్వాహకు నిపై చర్యలు తీసుకోవాలని శనివారం తాంసి తహసీల్దార్ లక్ష్మీకి పలువురు యువకులు ఫిర్యాదు చేశారు. ఆధార్ కార్డు అప్‌డేట్ విషయంలో అందిన కాడికి దోచు కుంటున్నారని పేర్కొన్నారు. అధికా రులకు ఈ విషయం తెలిసి ఎందుకు చర్యలు చేపట్టడం లేదని తహసీల్దార్‌ను ప్రశ్నిం చారు. వెంటనే ఆయనపై చర్యలు తీసు కుని ప్రజలకు న్యాయం చేయాలని కోరా రు. సోమవారం జిల్లా కలెక్టర్‌కు తహ సీల్దార్, మీసేవా నిర్వాహకుని విషయంపై ఫిర్యాదు చేస్తామని యువకులు పేర్కొన్నారు.

దండారి ఉత్సవాలు అభినందనీయం

బోథ్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు, మానవ సంబంధాల మెరుగుదలకు దండారి ఉత్సవాలు ఎంతగానో ఉపకరిస్తాయని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ పేర్కొన్నారు. రాయి సెంటర్ల భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కను కోరుతామన్నారు. తమపై అభిమానంతో మేడి గూడ గ్రామస్తులు పిలవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.గంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పి.చంటి, నాయకులు బద్దం పోతారెడ్డి పాల్గొన్నారు.

ఆర్‌సీవోగా బాధ్యతలు చేపట్టిన అగస్టియన్

ఉట్నూర్, అక్టోబరు 26: ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో గురుకులాల రీజినల్ కో-ఆర్డినేటర్‌గా నూతన బాధ్యతలను పి.అగస్టియన్ శనివారం స్వీక రించారు. ఆయనకు ఇన్‌చార్జి ఆర్‌సీవో అనిల్‌పుష్పగుచ్ఛం అందించి స్వాగ తించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరిరాం, కో-ఆర్డినేటర్ ఆఫీస్ సిబ్బం ది నరేష్‌కాత్‌లే సుంగు, నాన్‌టీచింగ్ సిబ్బంది వెంకటేశ్, రాజేందర్, మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు.

కనకరాజు మృతికి సంతాపం



నివాళులర్పిస్తున్న నాయకులు

ఉట్నూర్, అక్టోబరు 26: పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆదివాసీ సంస్కృతిని కాపాడేందుకు విశేషకృషి, సేవలు అందించిన తన గుస్సాడి బృందంతో ప్రపంచ వేదికలపై ఆదివాసీ సంస్కృతి విశిష్టతను చాటిన పద్మశ్రీ కనకరాజు మృతికి ఐటీడీఏ కార్యాలయంలో అధికారులు ఉద్యోగులు సంతాపం తెలియ జేశారు. ఆయన మరణం ఆదివాసీ సమాజానికి, సాంస్కృతిక ఉద్యమాల పరిరక్షణకు తీరని లోటు అని ఆత్రంభాస్కర్ అన్నారు. ఇందులో ఏపీఓ జనరల్ వసంతరావు, ఈఈ రాథోడ్‌భీమ్‌రావు, ఏపీఓ పీవీటీజీ మేస్రం మనోహర్, ఏఓ దామోదరస్వామి సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్ : గుస్సాడీ నృత్య కళాకారుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత కనకరాజు మృతిగుస్సాడీ నృత్య కళాకారులకు, ఆదివాసీ సమాజానికి తీరని లోటని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. జైనూర్ మండలంలోని మర్లవాయి గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణక్కతో కలిసి కనకరాజు పార్థివ దేహానికి నివాళులర్పించి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

బోథ్ : కనకరాజు మృతి తీరని లోటని భారతీయ జనతా పార్టీ మండల శాఖ కన్వీనర్ బోరే రవీందర్ పేర్కొన్నారు. ఆదివాసి సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు ఆయన చేసిన కృషి మరువలేమని పేర్కొం న్నారు. గుస్సా డీని ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప కళాకారుడు అని ఆయన పేర్కొ న్నారు. ఉమ్మడి జిల్లా ప్రజలు ఆయనను మరిచిపోలేరని అన్నారు.

నేరడిగొండ : పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆదివాసీ సంస్కృతిని కాపా డేందుకు విశేషకృషి సేవలు అందించిన పద్మశ్రీ కనకరాజు మృతికి బీజేపీ నేరడిగొండ మండలశాఖ సంతాపం తెలియజేసింది. ఆయన మరణం ఆది వాసీ సమాజానికి, సాంస్కృతిక ఉద్యమాల పరిరక్షణకు, ఉమ్మడి ఆది లాబాద్ జిల్లా ప్రజలకు తీరని లోటు అని అన్నారు.

పెంబిలో బీజేపీ సభ్యత్వ నమోదు

పెంబి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ ఆఫ్‌లైన్ సభ్యత్వ కార్యక్ర మాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు సభ్యత్వ పరిశీలకులు రావుల రాంనాథ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇప్పటి వరకు ఆన్‌లైన్ సభ్యత్వ సేకరణ పూర్తి చేయడం జరిగిందని, గిరిజన గ్రామాల్లో ఫోన్ పనిచేయని చోట పేపర్ ద్వారా ఆఫ్‌లైన్ సభ్యత్వాన్ని ఈ నెల 30వ తేదీ వరకు పూర్తి చేయడం జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఐదు వెంకటేష్, పర్వతాల లక్ష్మీ నారాయణ, చిం తకింది రాజేందర్, బోసు శేఖర్, ప్రకాష్, మాణిక్ రావు, డాక్టర్ చైతన్య, మె స్రం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

భైంసా : పట్టణ పరిధిలోని పలు వార్డులలో శనివారం బీజేపీ ము మ్మరంగా పార్టీ సభ్యత్వాల నమోదు, ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదును చేపట్టింది. పార్టీ భైంసా పట్టణ కమిటీ అధ్యక్షులు ఎనుపోతుల మల్లేశ్వర్, ప్రతినిధి రావుల పోశెట్టి, ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కో-కన్వీనర్ బండారి దిలీప్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కో-కన్వీనర్ కాసర్లో ప్రవీణ్, బూత్ కమిటీల ప్రతినిధులు తేలాజి దిలీప్, సల్లోల్ల నరేష్, తోట రాజేశ్వర్‌ల ఆ ధ్వర్యంలో ఆయా వార్డులలో నమోదు ప్రక్రియను చేపట్టారు.

రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

ఉట్నూర్, అక్టోబరు 26 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతుపోరుబాట సభతో కాం గ్రెస్ పార్టీకి భయం పట్టుకుందని మాజీ ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు జిల్లా నాయకులు భరత్‌చౌహాన్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు రహీద్‌ఖాన్‌లు అన్నా రు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ 9 నాటి నుంచి రైతు లందరికీ పంట రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట తప్పారని విమర్శించారు. సమావేశంలో సలీమొద్దిన్, దావుల రమేష్, కాటం రమేష్, కేంద్ర రమేష్, సిడాం సోనేరావ్, భీమ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ మాజీ అధ్యక్షుడు మహాశెట్టివార్ కన్నుమూత

భైంసా, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షుడు, భైంసాకు చెందిన మహాశెట్టివార్ దిగంబర్‌రావ్ శనివా రం కన్నుమూశారు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న ఆయన తెల్లవా రుజామున మృతి చెందారు. మహాశెట్టివార్ దిగంబర్‌రావ్ డీసీసీ అధ్య క్షుడిగా, పీసీసీ కార్యవర్గ ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహించారు. అంతేకా కుండా భైంసా మున్సిపల్ చైర్మన్‌గా, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా రెండుసార్లు పని చేశారు. ఆదివారం భైంసాలో ఆయన అంత్యక్రియ లు జరుగనున్నాయి. మహాశెట్టివార్ దిగంబర్ రావ్ మృతి పట్ల ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పాటిల్, మాజీ ఎమ్మెల్యేలు బోస్లే నారాయణ రావ్ పాటిల్, విఠల్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోస్లే మోహన్ రావ్ పాటిల్, జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్లు లోలం శ్యాంసుందర్, జుట్టు అశోక్, ఇతర ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

మాదకద్రవ్యాల నిర్మూలన పోస్టర్ల విడుదల

సోన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : ప్రస్తుతం సమాజంలో విచ్చల విడిగా పెరిగిపోతున్న మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా నిర్మూలిం చాల్సిన అవసరముందని, అందుకే ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసిక ట్టుగా పోరా డాలని మండల విద్యాధికారి తోడిశెట్టి పరమేశ్వర్ అన్నారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైతన్య కార్యక్ర మంలో భాగంగా జాఫ్రాపూర్ ఉన్నత పాఠశాలలో ఆయన మాదక ద్రవ్యా లతో కలిగే దుష్పరిణామాలు, నష్టాలను వివరించే పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి గ్రామం లో గంజాయి, కల్తీ కల్లు వినియోగం పెరిగిపోతుందని దీంతో విద్యార్థులు, యువత తమ బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని, గ్రామాల్లో వ్యవసా యదారులు కల్తీ కల్లు తీసుకోవడం ద్వారా యవ్వన దశలోనే వృద్ధాప్య లక్షణాలను పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు లు నాగేష్ కుమార్, ముత్తన్న ఆసిఫ్ అలీ, అనితా, విజయమాల పాల్గొన్నారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

పత్తి కొనుగోళ్లలో దళారుల దోపిడీ

ఇంద్రవెల్లి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): పత్తి రైతులు దళారులు చేతిలో మోసా లకు గురవుతున్నారు. ఇప్పటికే మొదటిదఫా పత్తిసేకరణ చేసిన రైతుల నుంచి దళారులు కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం మద్దతు ధర కంటే తక్కువ ధర కొను గోలు చేస్తూ దోచుకుంటున్నారు. భారత పత్తి సంస్థ (సీసీఐ) కొనుగోలు కేంద్రాలను ఇంకా ప్రారంభించకపోవడంతో దళారులకు కలిసోస్తుంది. ఇదే అదునుగా భావిం చిన దళారులు పత్తి రైతులు వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. దీంతో పత్తి రైతులు దళారులకు పత్తి పంటను అమ్మి నష్టపోతున్నారు. ప్రభుత్వం పత్తి పం టకు మద్దతు ధర రూ.8 నుంచి 12 శాతం తేమ శాతంతో పత్తి క్వింటాల్‌కు రూ.7,521 నుంచి రూ.7,421 వరకు ధరను చెల్లిస్తుంది. దళారులు పత్తి క్వింటాల్‌కు రూ.6,880లకే కొంటున్నారు. రైతులు పత్తి విక్రయానికి ప్రత్యామ్నాయం లేక పోవ డంతో దళారులు చెప్పిందే ధర అన్న చందంగా మారింది. ప్రభుత్వ అధికారులు స్పందించి పత్తి రైతులు నష్టపోకుండా సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చే యాలని మండల రైతులు కోరుతున్నారు.



ఇంద్రవెల్లిలో ఓ వ్యాపారి పత్తి కొనుగోలు చేస్తున్న దృశ్యం

యార్డులో ప్రారంభమైన పత్తి కొనుగోళ్లు

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 26 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్ మార్కెట్ యార్డు లో పత్తికొనుగోళ్లను శనివారం అధికారులు ప్రారంభించారు. మొదటిరోజు తేమ విష యంలో సమస్య ఉండడంతో పత్తి కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాని విషయం తెలిసిందే. కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రైవేట్ వ్యాపారులతో చర్చలు జరపడంతో వారు తేమ శాతం నిబంధన లేకుండా కొనుగోలుకు ఒప్పుకున్నారు. దీం తో క్వింటాలుకు రూ.6840తో శుక్రవారం నిలిచిపోయిన బండ్లను మాత్రమే శని వారం కొనుగోలు చేస్తున్నారు.

మార్కెట్ యార్డును సందర్శించిన ఎస్పీ

ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఇందు లో భాగంగా కొనుగోళ్ల ప్రక్రియను ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలం పరిశీలిం చారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులతో కలిసి కాంటను పరిశీలించారు. అలాగే తేమ శాతాన్ని పరిశీలించారు. రైతులకు కల్పించిన సౌకర్యాల గురించి అడిగి తెలు సుకున్నారు. ఎస్పీ వెంట అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

● పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారావు

భైంసా, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) ప్ర ణాళికబద్ధమైన విధానాల ద్వారా గురుకు ల పాఠశాలల ఉపాధ్యాయులు ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారానికి యూని యన్ ఆధ్వర్యంలో బాధ్యతాయుతంగా కృ షి చేస్తామని పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.వీ.రమణరావ్ వెల్ల డించారు. శనివారం భైంసా పట్టణ పరిధి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పలు గు రుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని చే పట్టిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో మాట్లాడారు. గురుకుల పాఠశాల ల ఉపాధ్యాయులకు 010 పద్ధతి ద్వారా వేతనాలు ఇప్పించేందుకు గాను చిత్తశుద్ధి తో పాటుపడుతామని పేర్కొన్నారు. గురు కుల పాఠశాలలన్నింటిని ఒకే గొడుగు కిం దికి తీసుకవచ్చి ఒకే సమయసారణి, ఒకే రకమైన సౌకర్యాలు కల్పించడానికి యూ నియన్ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసింద న్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి యూనియన్ రాజీలేని రీతిలో పాటుపడు తోందన్నారు.



సభ్యత్వ నమోదును నిర్వహిస్తున్న నాయకులు

రక్తదానం మహాదానం : సబ్‌కలెక్టర్



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ యువరాజ్ మార్మాట్



రక్తదానం చేస్తున్న సబ్‌కలెక్టర్ డీఎస్పీ, సీఐలు

ఉట్నూర్, అక్టోబరు26 (ఆంధ్రజ్యోతి) : రక్త దానం మహాదానమని, రక్తం అవసరం అయిన వారికి ఎంతో మేలు చేస్తుందని ఉట్నూర్ సబ్ కలెక్టర్ యవరాజ్ మర్మాట్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్ ఆవరణలో పోలీసు అమరవీరుల వారోత్సవాలను పురస్క రించుకొని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పోలీసుల ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా నిరతి కార్య క్రమాలు ఆశాజనకంగా ఉన్నాయని అన్నారు. శాంతి భద్రతలను కాపాడుకుంటూసామాజిక సేవలలోపోలీసు శాఖ ముందుందని ప్రశం సిం చారు. ఈ సందర్భంగా డీఎస్పీ నాగేందర్ మాట్లాడుతూ ఉట్నూర్ డివిజన్‌లోని ఇంద్రవెల్లి, ఉట్నూర్ నార్నూర్, గాదగూడ మండలాల్లో చెందిన యువకులు హాజరై రక్తదాన శిబిరంలో భాగస్వాములు కావడం ఆనందంగా ఉంద న్నా రు. ఈ కార్యక్ర మంలో సీఐ గండికోట మొగిలి, ఎస్సై మనోహర్, పీఆర్ యూ రాష్ట్ర కార్యదర్శి పవర్‌అజయ్ కుమార్, సామాజిక సేవకుడు అం జద్‌ఖాన్, లింగోజితం ఎక్స్‌రోడ్డు ఆటో యూని యన్ అధ్యక్షుడు ఆడే ప్రేమ్‌కుమార్, ఆటోడ్రై వర్లు జాద వ్‌లక్ష్మణ్, గవాలే సిద్ధార్థ్, ఆరీఫ్‌ఖాన్, అంబేద్కర్ సంఘం సుభాష్ పాల్గొన్నారు.

అమరుల త్యాగాలకు గుర్తుగా రక్తదానం

ఇచ్చోడ: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పోలీసు సిబ్బందితో సహా పలువురు యువతి, యువకులు స్వచ్ఛంద రక్తదానం చేసినట్లు సీఐ భీమేష్ తెలిపారు. ఈ సందర్భంగా సర్కిల్ సీఐ మాట్లాడుతూ.. 24గంటలు విధులు నిర్వహిస్తూ జీవితాలను ప్రజలకు అంకితం చేస్తున్న పోలీ సులు లేని సమాజాన్ని ఊహించలేమన్నారు. పోలీసులు చేసిన త్యాగాలకు గౌరవం చూపడం మనందరి బాధ్యత అన్నారు.

రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచండి

బోథ్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్ జిల్లాలో రబీ పంట కింద రైతన్న పెద్ద మొత్తంలో శనగ పంటను సాగు చేస్తుందని రైతన్న దానికి అవసమైన శనగ విత్తనాలను నాణ్యమైనవి అందుబాటులో ఉంచాలని బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి తెలంగాణ సీడ్స్ కార్పొరేటర్ చైర్మన్ అన్వేష్‌రెడ్డిని కోరారు. శనివారం ఆయన కార్పొరేషన్ చైర్మన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చంటి సోషల్ మీడియా కన్వీనర్ బి.రమేష్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన బోథ్‌మార్కెట్ కమిటీ చైర్మన్

ఇథనాల్ పరిశ్రమ వ్యతిరేక ఉద్యమానికి ఊతం ఇవ్వండి

● నాయకుల ఇళ్లకు వెళ్లి మద్దతు కోరాలని నిర్ణయం

దిలావర్‌పూర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దిలావర్‌పూర్ - గుండంపల్లి గ్రామాల మధ్య నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమానికి ఊతం ఇవ్వాలని గుండంపల్లి గ్రామస్తులు వివిధ రాజ కీయ పార్టీల నాయకులను కోరుతున్నారు. ఈ మేరకు గుండంపల్లిలో వీడీసీ ఆధ్వర్యంలో గ్రామ స్తులందరూ సమావేశమయ్యారు. ప్రతి పార్టీ ప్రముఖ నాయకులను వ్యక్తిగతంగా కలిసి ఉద్య మానికి మద్దతు కోరేందుకు నిర్ణయించారు. బీఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఇప్పటికే ఉద్యమానికి సంఘీభావం ప్రకటించగా, ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జిల్లా పర్యట నలో ఉద్యమానికి మద్దతు ప్రకటించారు. ఇక అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక నాయ కులు ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటున్నప్పటికీ నియోజకవర్గం స్థాయి నాయకుల నుంచి ఆశిం చిన మద్దతు లభించడం లేదన్న ప్రచారం ఉంది.



సమావేశమైన గుండంపల్లి గ్రామస్తులు

ఇక బీజేపీ పార్టీకి చెందిన కార్యకర్తలు ఉద్య మంలో పాల్గొంటుండగా, స్థానిక నాయకులు మాత్రం కొంత మంది ఉద్యమానికి మద్దతు ఇస్తున్నప్పటికి బహిరంగంగా ప్రకటించలేక పోతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇథనాల్ పరిశ్రలను ప్రోత్సహిస్తుండటం వల్లనే ఆ నాయ కులు బయట పడలేకపోతున్నట్లు తెలు స్తోంది. ఇటు ఉద్యమానికి మద్దతు ఇవ్వడమా లేక జాతీయ స్థాయిలో పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని గౌరవించడమా అన్న మీమాంసలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఏ పార్టీ పరిస్థితి ఎట్లా ఉన్నప్పటికీ ఆయా పార్టీల నియోజకవర్గ స్థాయి నాయకులను వ్యక్తిగతంగా కలిసి ఇథనాల్ వ్యతిరేక ఉద్యమానికి మద్దతు ఇవ్వండి అని విజ్ఞప్తి చేసేందుకు నిర్ణయించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన డీసీసీ అధ్యక్షుడు కే. శ్రీహరి రావు, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అర్జుమన్ అలీ, బీజేపీ శాసనసభ పక్షనేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు రాంకిషన్ రెడ్డి, డా. సుభాష్‌రావు, ఇతర ప్రముఖులను కలిసి ఉద్యమానికి మద్దతు కోరనున్నట్లు గుండంపల్లి గ్రామస్తులు తెలిపారు.

నో పర్మిషన్

(5వ పేజీ తరువాయి)

ఏజెన్సీ ఏరియాలో గిరిజనేతరులు స్థిరనివాసం ఉండేందుకు వీలు లేదు. అంటే ఇండ్ల నిర్మాణాలు, వ్యాపారులతో పాటు ఎలాంటి కార్యకలాపాలకు అవకాశం ఉండదు. కాని ఏజెన్సీ ప్రాంతంలో విధులు నిర్వహించే ఉద్యోగులు 1/70ని అతి క్రమించి అనుమతులు ఇచ్చినట్లు తెలుస్తుంది. గిరిజనేతరులకు ఇంటి నిర్మాణ అనుమతులు, ఇంటి నెంబర్లు, కరెంట్ మీటర్ల ఏర్పాటుకు ధృవీకరణ పత్రం, వ్యాపార లైసెన్సులను జారీ చేయ డంతో ఏజెన్సీ చట్టాలకు రక్షణ లేకుండా పోయిందన్న ఆరోప ణలు వస్తున్నాయి. అయితే 1950లో చేపట్టిన షెడ్యుల్ ఏరియా నిర్ణయంలో అవకతవకలు, లోపాలు జరిగాయన్న ఫిర్యాదులు వస్తున్నాయి. ఉదాహరణకు తలమడుగు మండలం రుయ్యాడి, నార్నూర్ మండలం మాల్‌పూర్, మాదాపూర్, తుపాపూర్ గ్రామాలలో అసలు ఆదివాసీలే లేరు. కాని ఈ గ్రామాలను ఏజెన్సీ గ్రామాలుగా గుర్తించడంతో గిరిజనేతరులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇలాంటి సమస్యలే జిల్లాలోని మరెన్నో గ్రామాల్లో కనిపిస్తున్నాయి. అసలు 50శాతాని కంటే ఎ క్కువగా ఆదివాసీ జనాభా ఉన్న గ్రామాలను మాత్రమే ఏజెన్సీ గ్రామాలుగా ప్రకటించాల్సి ఉంది. కాని దానికి విరుద్ధంగా షెడ్యు ల్ ఏరియాను నిర్ణయించడం గందరగోళ పరిస్థితులకు దారి తీ స్తుంది.

చోరీ కేసులో ఒకరి అరెస్టు



సమావేశంలో మాట్లాడుతన్న సీఐ

తలమడుగు , అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం సుంకిడి గ్రామంలోని అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తున్న శోభ అనే మహిళ మెడలో నుంచి పోయి బుధవారం దుండగులు రెండు తులాల బంగారు నగలను చోరీ చేశారు. ఈ కేసుని సుమోటోగా తీసుకున్న పోలీసులు నింది తుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈక్రమంలో శనివా రం లక్ష్మీపూర్ చెక్‌పోస్టు వద్ద ఆదిలాబాద్ రూరల్, సీఐ ఫణీం ధర్ తలమడుగు ఎస్ఐ అంజమ్మలు సీసీఎస్ వారి బృందం వాహనాలు తనిఖీ చేస్తుండగా సుంకిడిలో జరిగిన అంగన్‌వాడీ టీచర్ స్కూల్ నుంచి ఇంటికి వెళ్లే క్రమంలో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు యాక్టీవా బండిపై వచ్చి చైన్ లాక్కొని వెళ్లారని, ఈ కేసులోని నేరస్తున్ని ఆశిష్ ప్రకాష్ బాలేరావు, డిగ్రస్ పట్ట ణం మహారాష్ట్ర అనే వ్యక్తిని పట్టుకుని అరెస్టు చేశానని తెలి పారు. ఇట్టి కేసులో మరో నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడని మరో నిందితుని అరెస్టు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా సీఐ మట్లాడుతూ గ్రామాల్లో ఎవ రైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అంతేకాకుండా ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

ఐక్యమత్యంగా పోరాడాలి


● మాజీ సర్పంచ్ బి.గజానంద్‌నాయక్

నార్నూర్, అక్టోబరు26 (ఆంధ్రజ్యోతి) : బంజారా సమాజం అభివృద్ధి కావాలంటే మన మందరం ఐక్యమత్యంగా మన హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉందని నార్నూర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బి.గజానంద్‌నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సేవాలాల్ భవనంలో జరిగిన అఖిల భారతీయ బంజారా సేవా సంఘం సమావేశంలో గజా నంద్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలితం బం జార సమాజానికి మంచి ప్రత్యేకస్థానం వచ్చిందని గత కొన్ని రోజుల క్రితమే దేశ ప్రధాని నరేంద్రమోదీ బంజారా సమాజం పట్ల ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి గౌరవ ప్రధానమైన అంశాలు తెలియపరిచారన్నారు. కార్యక్రమంలో జేఏసీ మాజీ చైర్మన్ ఉత్తంరాథోడ్, పాక్స్ ఇన్‌చార్జీ చైర్మన్ సురేష్ ఆడే కమిటీ ఎన్నికల ఇన్‌చార్జీ బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు జాదవ్‌రెడ్డినాయక్, పెసా చైర్మన్ సికిందర్‌రాథోడ్, మాజీ ఉప సర్పంచ్ మహేందర్‌చౌహాన్‌లు పాల్గొన్నారు.

రైతులకు తగిన సౌకర్యాలు కల్పించాలి

ముథోల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : రైతులకు కొనుగోలు కేంద్రం వద్ద తగు సౌకర్యాలు కల్పించాలని జిల్లా సహకార సం ఘం అసిస్టెంట్ రిజిస్టర్ రాజమల్లు సూచించారు. మండ లంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొన సాగుతున్న వరి కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన సంద ర్శించి పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా టెంట్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ధాన్యం తేమ శాతం పరిశీలించారు. అలాగే ధాన్యం ధరల బోర్డును ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా తగు సలహా, సూచనలు ఇచ్చారు. ఈయన వెంట అజయ్ రాథో డ్, రైతులు, తదితరులు ఉన్నారు.

యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి



గోడప్రతులను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

తానూర్ , అక్టోబరు 26 : యువత, విద్యార్థులు మాదకద్ర వ్యాల కోరల్లో చిక్కుకోకుడదని ఉపాధ్యాయులు భూమన్న యా దవ్ అన్నారు. హైదరాబాద్‌లోని చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి శిక్షణ కేంద్రంలో ఇటీవల ఈయన శిక్షణ పొందగా శ నివారం మండలంలోని ఏల్వీ గ్రామ పాఠశాలలో మాదక ద్ర వ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం గో డప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు శంకర్‌హజారే, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

లారీ బోల్తా...



బోల్తా పడిన లారీ

సోన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మహారాష్ట్ర నుంచి హైదరాబాద్‌కు సం త్రా పండ్లలోడ్‌తో వెళ్తున్న లారీ మం డలంలోని కడ్తాల్ జాతీయ రహదారి వద్ద శనివారం బోల్తాపడింది. వెం టనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కాగా సంత్రా పండ్లను తీసుకో వడానికి అక్కడి జనాలు ఎగబడు తున్నారు.

ఆంధ్రజ్యోతి పరిశీలన



● ఖానాపూర్ మండలం తర్లపాడ్‌లో వరి కోతలు

● వరి ధాన్యం రాశులతో నిండుగా దర్శనమిస్తున్న ఖానాపూర్ మార్కెట్ యార్డ్

ముమ్మరంగా వరి కోతలు

- నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రాంతంలో 39వేల పైచిలుకు ఎకరాలలో వరి సాగు
- నాలుగు మండలాల్లో దొడ్డు, సన్న రకాల ధాన్యం 95,820 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా
- విద్యుత్ ఆధారిత వ్యవసాయ క్షేత్రాల్లో ముందస్తుగానే చేతికందిన వరి పంట
- ఆరబెట్టుకునేందుకు మార్కెట్ యార్డ్‌కు కుప్పలు తెప్పలుగా ధాన్యం
- భారీగా వస్తున్న ధాన్యంతో నిండుగా మారిన ఖానాపూర్ ఏఎంసీ ప్రాంగణం
- త్వరగా కొనుగోళ్లు ప్రారంభించాలంటున్న రైతులు

ఖానాపూర్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది వానాకాలం వరి పంట చేతికి రానే వచ్చింది. ఆరుగాలం ఎండనక.. వాననక శ్రమించి రైతన్న పండించిన పంట చేతికి రావడంతో ప్రస్తుతం ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. నీటి సౌకర్యం కలిగి వ్యవసాయ బావులపై ఆధారపడి సాగు చేసిన వ్యవసాయ క్షేత్రాల్లో ముందస్తుగానే వరి పంట చేతికి రావడంతో రైతులు వరి కోతలను మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలో చేతికందిన ధాన్యాన్ని సేకరించి పంట కల్లాల్లో ధాన్యాన్ని ఆరబెట్టే పనిలో అన్నదాత తలమునకలయ్యారు. దీంతో వరి ధాన్యం కుప్పలుతెప్పలుగా ఖానాపూర్ మార్కెట్ యార్డ్‌కు వచ్చి చేరుతోంది. భారీగా ధాన్యం తరలిరావడంతో ఖానాపూర్ మార్కెట్ యార్డ్ ప్రాంగణం ధాన్య రాశులతో కళకళలాడుతోంది. అంతేకాకుండా ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికందిన నేపథ్యంలో ఇక ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తే తమకు మరింత సౌకర్యంగా ఉంటుందని రైతులు చెబుతున్నారు.

39వేల ఎకరాలకు పైగా వరి సాగు

ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ నాలుగు మండలాల పరిధిలో మొత్తం 39 వేల 925 ఎకరాల్లో వరి పంటను సాగు చేసినట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. అందులో దొడ్డు రకాలు 25,798 ఎకరాల్లో సాగు చేయగా.. 14,182 ఎకరాల్లో సన్న రకాలను సాగు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. రైతులు సాగు చేసిన మొత్తం వరి పంట ద్వారా 95,820 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని చెబుతున్నారు. కాగా, ఇందులో 61,915 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం, 31,200 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం దిగుబడి వస్తుందని చెబుతున్నారు. రైతులు పండించిన ధాన్యం సేకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసేలా ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇదివరకే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సైతం సంబంధించిన శాఖ అధికారులను ఆదేశించారు.

ముందస్తుగానే దిగుబడులు

ఖానాపూర్ మండలంలో సరస్వతీ కెనాల్ డి-27, డి-28, సదర్మాట్ కెనాల్, కడెం మండలంలో సదర్మాట్ కెనాల్‌తో పాటు కడెం ప్రాజెక్టు, దస్తురాబాద్ మండలంలో కడెం ప్రాజెక్టు, పెంబి మండలంలో సరస్వతి కెనాల్ ద్వారా సాగయ్యే వ్యవసాయ క్షేత్రాలలో ఇంకా వరి పంట చివరి దశలోనే ఉంది. పంట చేతికి వచ్చేందుకు మరో 10 నుంచి 15 రోజుల సమయం పడుతుందని రైతులు చెబుతున్నారు. కానీ విద్యుత్ ఆధారిత వ్యవసాయ క్షేత్రాలలో వ్యవసాయ బావులపై ఆధారపడి సాగు చేసిన వరి పంట అంతా ప్రస్తుతం చేతికి వచ్చింది. దీంతో వరి కోతలు నిర్వహించడంలో రైతులు తలమునకలయ్యారు. ప్రస్తుతం ఖానాపూర్, తర్లపాడ్, పాత తర్లపాడ్, సత్తెనపల్లి తదితర గ్రామాల్లో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ గ్రామాల్లో జోరుగా వరి కోతలు సాగుతుండడంతో ఖానాపూర్ మార్కెట్ యార్డ్‌కు భారీగా ధాన్యం తరలివస్తోంది. భారీగా ధాన్యం తరలిరావడంతో మార్కెట్ యార్డ్ ప్రాంగణమంతా ధాన్యం రాశులతో కళకళలాడుతోంది.



రోజురోజుకు మార్కెట్ యార్డ్‌కు వచ్చే ధాన్యం పెరుగుతుండడంతో మార్కెట్ యార్డ్ ప్రాంగణంలోని సీసీ ప్లాట్ ఫామ్‌లపై స్థలం దొరక్కా రైతులు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే ధాన్యం కొనుగోళ్లను ప్రారంభిస్తే తమకు సౌకర్యవంతంగా ఉంటుందని రైతులు చెబుతున్నారు. వీలైనంత త్వరగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని వారు కోరుతున్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతాం

: గోపాల్, సివిల్ సప్లై డీఎం, నిర్మల్

జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశాం. ఇప్పటికే కొన్ని మండలాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేలా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఇబ్బంది లేకుండా క్షేత్రస్థాయిలో వెనువెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యేలా చర్యలు చేపడతాం.

చలి పంజా!



పొగమంచుతో కప్పబడి ఉన్న జాతీయ రహదారి



ఆదిలాబాద్ పట్టణంలో ప్రధాన రహదారి ఇలా..

పంజా విసురుతున్న చలి పులి!

- పడిపోతున్న ఉష్ణోగ్రతలు.. పెరుగుతున్న చలి
- వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులు
- ఆదిలాబాద్‌లో 19.7 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు

ఆదిలాబాద్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): గత వారం రోజులుగా జిల్లా వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. దీంతో కనిష్ఠ ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి.దాదాపుగా నైరుతి రుతు పవనాల తిరోగమనంతో వర్షాకాలం ముగిసి పోయింది. దీంతో శీతాకాలం ప్రారంభంలోనే చలిప్రభావం కనిపిస్తుంది. శుక్రవారం జిల్లా గరిష్ఠ ఉష్ణోగ్రతలు 33.3 డగ్రీలు కాగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు 19.2 డిగ్రీలకు పడిపోయాయి. ఈ సీజన్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు ఈ స్థాయిలో పడిపోవడం ఇదే మొదటిసారి. పగటి ఉష్ణోగ్రలో పెద్దగా తేడాలు లేక పోయిన రాత్రి ఉష్ణోగ్రతల్లో మాత్రం భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి.గత వారం రోజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోవడంతో చలి ప్రభావం కనిపిస్తుంది. పగలంతా బానుడి భగభగలు కనిపిస్తున్న సాయంత్రం, ఉదయం వేళల్లో శీతల గాలులతో చలి కనిపిస్తుంది. ఈ నెల 20న గరిష్ఠ ఉష్ణోగ్రతలు 35.3 డిగ్రీలు కాగా.. కనిష్ఠ ఉష్ణోగ్రతలు 23.2 డిగ్రీలు. 21న గరిష్ఠంగా 31.8 డిగ్రీలు కాగా.. కనిష్ఠంగా 24.2 డిగ్రీలు, 22న గరిష్ఠంగా 32.8 కాగా.. కనిష్ఠంగా 23.7 డిగ్రీలు, 23న గరిష్ఠంగా 33.3 కనిష్ఠంగా 21.2 డిగ్రీలు, 24న 33.0 కాగా.. కనిష్ఠంగా 19.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ యేడు జిల్లాపై చలి ప్రభావం అధికంగానే ఉంటుందని వాతావరణ శాఖ నిపుణులు పేర్కొంటున్నారు.

● చాలి మంటలు కాగుతున్న జనం

భీంపూర్(ఆంధ్రజ్యోతి): మండలంలోని చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఇంతకాలం వర్షం కురుస్తుండటంతో ఉక్కపోతను ప్రజలు భరించారు. ప్రస్తుతం వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టడంతో ఒక్కసారిగా చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. రాత్రి పూట, ఉదయం పూట కూడా గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు చలి మంటలు కాగుతున్నారు. స్వెట్టర్లను ధరిస్తున్నారు. జనవరి, మార్చి వరకు చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. చలి తీవ్రత కారణంగా పలు ఆరోగ్య చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మండలంలోని అర్లి(టి) గ్రామంలో ప్రతీ ఏడాది చలి తీవ్రతను సూచిస్తుంది. మండల వాసులు చలి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.



భీంపూర్ మండలం పిప్పల్‌కోటిలో చలి మంటలు కాగుతున్న ప్రజలు

అధ్వానంగా ఝరిపూనగూడ ఆశ్రమ పాఠశాల

- నీళ్ల పప్పు.. తినకలేక విద్యార్థుల అవస్థలు
- పురుగులు, బూజు పట్టిన రాగి పిండి
- పరీక్షల సమయంలో 50 మంది పిల్లలు గైర్హాజరు
- ఆశ్రమ పాఠశాలను ఆకస్మాతుగా తనిఖీ చేసిన తహసీల్దార్



● బూజు, పురుగులు పట్టిన రాగి పౌడర్ ప్యాకెట్

తలమడుగు, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): ఆదివాసీ గిరిజన పిల్లలకు చదువుతో పాటు పౌష్టికాహారం అందించాలని సంకల్పంతో ప్రభుత్వం ఐటీడీఏ ద్వారా ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు పౌష్టికాహారం చదువు నేర్పించేందుకు ఏర్పాటు చేసిన ఆశ్రమ పాఠశాలలో అధ్వానంగా మారిన పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం ఝరిపూనగూడ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు సమస్యలతో చదువులను సాగిస్తున్నారు. శనివారం తహసీల్దార్ రాజమోహన్ ఆకస్మాత్తుగా తనిఖీ చేయగా పాఠశాల మధ్యాహ్న పూట విద్యార్థులు నీళ్ల పప్పుతో తినకలేక సగం అన్నాన్ని బయట పారేశారు. అదే విధంగా విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సంకల్పంతో రాగి పిండిని సరిపడా చేయగా రాగి పిండి జావా విద్యార్థులకు, అధికారులు అందించకపోవడం రాగి పిండికి పురుగులు, బూజు పట్టి ఉండటంతో తహసీల్దార్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ పిండిని వెంటనే బయట పారవేయాలని ఆదేశించారు. అదే విధంగా అసలు పాఠశాల ఉపాధ్యాయులు, రాత్రి వేళలో పాఠశాలలో ఉండాలన్నారు. అంతేకాకుండా విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని ఆదేశించారు. కాగా పాఠశాలలో విద్యార్థులకు మినరల్ వాటర్ అందించాలని, ప్రభుత్వం పాఠశాలలో మినరల్ వాటర్ యంత్రాన్ని ఏర్పాటు చేసినప్పటికీ చిన్న పాటి మరమ్మతుతో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా లేదు. అధికారులు మరమ్మతులకు నిధులు మంజూరు చేసినప్పటికీ వాటిని ఎవరూ మరమ్మతులు చేపట్టడం లేదని తెలిసింది. అనంతరం బియ్యం స్టాక్ రిజిస్టర్‌లో పరిశీలించగా పాఠశాలలో 15 కుంటల బియ్యం అదనంగా ఉండటంతో తహసీల్దార్ వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా పాఠశాల విద్యార్థులకు వారానికి మూడు సార్లు కోడి గుడ్లు పెట్టాల్సి ఉండగా, కొన్ని రోజుల నుంచి వారానికి ఒకటే కోడిగుడ్డు పెడుతున్నారని విద్యార్థులు తహసీల్దార్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.



● రిజిష్టర్‌ను పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న తహసీల్దార్



● ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ..

రూ.10 నోట్ల కొరత

- మార్కెట్‌లో తగ్గిన చలామణి
- ఆన్‌లైన్ చెల్లింపులే అధికం
- ఇబ్బందులు పడుతున్న వ్యాపారులు

నేరడిగొండ, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): నేరడిగొండ మండల కేంద్రంలో రోజురోజుకూ రూ.10 నోట్ల కొరత ఏర్పడింది. వీటి చలామణి తగ్గడంతో వ్యాపారులు, కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొంతకాలంగా మార్కెట్‌లోకి కొత్త నోట్లు రాకపోవడంతో చిరిగిన నోట్లే దర్శన మిస్తున్నాయి.

● వ్యాపారులకు చిల్లర కష్టాలు

రూ.10నోట్లు రాక పోవడంతో గిరాకీలు తగ్గిపోతున్నాయని వ్యాపారస్థులు వాపోతున్నారు. కిరాణం దుకాణాలు, హోటళ్లు, ప్యాన్సి, చిన్న పిల్లల ఆట వస్తుల దురాణం, కూరగాయలతో పాటు వివిధ దుకాణాదారులు ప్రతీరోజు చిల్లర కోసం కొనుగోలుదారులతో ఇబ్బంది పడాల్సి వస్తోంది. దుకాణంలో రూ.100 ఇస్తే తిరిగి కొనుగోలుదారుడికి చిల్లర ఇవ్వాల్సి వస్తే రూ.10 నోట్లు ఉండడం లేదు. గతంలో నాణేల కొరత ఉన్న సమయంలో చిల్లరకు బదులుగా చాక్లెట్లు ఇచ్చేవారు. ఇప్పుడు రూ.10 నోటుకి బదులుగా ఏమి ఇవ్వాలో తెలియడం లేదని వ్యాపారస్థులు వాపోతున్నారు. కొన్నేళ్లుగా కొత్త నోట్లు రాకపోవడంతో చిరిగిన నోట్లు కనిపిస్తున్నాయి. పలు సందర్భాల్లో చిరిగిన నోట్లు తీసుకోవడం లేదని వ్యాపారులు, కొనుగోలుదారులు వాపోతున్నారు.



నేరడిగొండలో ఓ కిరాణ దుకాణంలో స్కానర్

● అంతా ఆన్‌లైన్‌లోనే..

మార్కెట్లో రూ.10 నోట్లు తగ్గిపోవడంతో ఆన్‌లైన్ చెల్లింపులు అధికమవుతున్నాయి. కరోన సమయం నుంచి ప్రతీఒక్కరు ఆన్‌లైన్ చెల్లింపులకు ఆసక్తి చూపిస్తున్నారు. పెద్ద షాపింగ్ మాల్స్ నుంచి మొదలుకొని చిన్న దుకాణాల వరకు ఆన్‌లైన్ చెల్లింపులు కొనసాగుతున్నాయి. అంతేకాకుండా ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎంతో పాటు వివిధ రకాల యాప్‌లతో సులభతరంగా చెల్లింపు చేసేందుకు బ్యాంక్ అకౌంట్‌కి సంబంధించిన క్యూఆర్ స్కానర్లు ఏర్పాటు చేసుకుంటున్నారు. అందరూ ఆన్‌లైన్ పే చేస్తుండడంతో.. నోట్లు రావడం లేదు.

ఇబ్బందులు పడుతున్నాం

: జాదవ్ ధనరాజ్ (కిరాణ వ్యాపారి, నేరడిగొండ)



రూ.10 నోట్లు దొరక్క పోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కొన్నేళ్లుగా కొత్త నోట్లు రావడం లేదు. చిరిగిన నోట్లు మాత్రమే కనిపిస్తున్నాయి. రూ.10 ఇవ్వాల్సిన సమయంలో మాకు ఇబ్బందులు తప్పడం లేదు.

ఆన్‌లైన్‌లోనే చెల్లిస్తున్నారు

: మూజిబొద్దిన్ (ఫ్యాన్సీ షాప్, నేరడిగొండ)



ఏదైనా వస్తువు కొనుగోలు చేసిన సమయంలో రూ.10 ధర ఉంటే చిల్లర లేక కొంత మంది కొనుగోలు చేయడం లేదు. మరికొంత మంది ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు చేస్తున్నారు. దీంతో నోట్లు రావడం లేదు.

andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 31.5 । కనిష్ఠం 21.7

నిర్మల్
జిల్లా వార్తలు

8

ఆదివారం 27 అక్టోబరు 2024





నుడాకు గ్రీన్ సిగ్నల్

- కలెక్టర్ ప్రతిపాదనలకు సర్కారు ఆమోదముద్ర
- ఇక అనుమతులన్నీ ఆ పరిధిలోకే
- మారనున్న మూడు నియోజకవర్గాల రూపురేఖలు
- 420 గ్రామ పంచాయతీలకు వర్తింపు
- ఇక ప్లాట్లు, భవన నిర్మాణాల అనుమతులు తప్పనిసరి
- మొదలుకానున్న కార్యకలాపాలు

నిర్మల్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ పేరిట కొత్త ఏర్పడబోయే నుడాకు సంబంధించి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ రూపొందించిన ప్రతిపాదనలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగానే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. ఈ సంస్థ నిర్మల్ నియోజకవర్గంతో పాటు ముథోల్, ఖానాపూర్ నియోజకవర్గాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారంతో పాటు ప్లాట్లు, భవన నిర్మాణాలు, మౌలిక సౌకర్యాల కల్పన, పర్యావరణం లాంటి అంశాలన్నీ ఆ సంస్థ పరిధిలోకి రానున్నాయి. చెరువులు, వాగులు, కాలువలు, కుంటలు, కందకాలను పరిరక్షిస్తూ ఇక పల్లెలు, పట్టణాలను మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా ఏర్పాటు కానున్నాయి. ఇప్పటికే జిల్లా కలెక్టర్ గత నెల రోజుల నుంచి మూడు నియోజకవర్గాల పరిధిలో పలు వార్డులు, పలు గ్రామాలపై కసరత్తు జరిపి వీటిని నుడా పరిధిలోకి తీసుకువస్తూ రూపొందించిన ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదించింది. నుడా ప్రతిపాదనలను రూపొందించేందుకు దీని కోసం ప్రత్యేకంగా నియమించిన బృందాలు పూర్తిస్థాయిలో కసరత్తులు చేసి పకడ్బందీ ప్రతిపాదనలు తయారు చేశాయి. మొత్తం మూడు నియోజకవర్గాలను కలిపి 3598 కిలో మీటర్ల పరిధిని నిర్ధారించింది. అలాగే జనాభాతో పాటు వ్యవసాయ భూములు, నీటి వనరులు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను కూడా ఇక కాపాడనున్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ నుడాకు సంబంధించి మార్గదర్శకాలను కూడా జారీ చేశారు. కాగా నుడాలో భాగంగా గ్రామాల్లో సైతం రోడ్లను విస్తరించి ఆ గ్రామాలకు ఇతర గ్రామాలతో కనెక్టివిటీ పెంచనున్నారు. దీంతో పాటు నుడా కోసం ప్రభుత్వం భారీగా నిధులను సమకూర్చనుంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు కేంద్ర ప్రభుత్వం ద్వారా కూడా పెద్దమొత్తంలో నుడాకు నిధులు మంజూరయ్యే అవకాశాలు ఏర్పడతాయి. అనధికారికంగా లేఅవుట్లు గానీ ఇతర ఎలాంటి అనుమతులు లేకుండా ఇక నుంచి నిర్మాణాలు, లే అవుట్లు, ఇతర నిర్మాణ పనులు జరిగే అవకాశం ఉండదు. ఈ నుడాతో రియల్ ఎస్టేట్ వేగంగా అభివృద్ధి చెందుతుందని నిర్మల్, భైంసా, ఖానాపూర్ పట్టణాలు సైతం అభివృద్ధి చెందుతాయని భావిస్తున్నారు. జిల్లాలో ఈ మూడు నియోజకవర్గాల్లో ఇతర అన్ని రకాల పెట్టుబడులు సైతం పెరుగుతాయని ఆశిస్తున్నారు. కాగా నిర్మల్ పట్టణంలో ఆరు వార్డులను, నర్సాపూర్ మండలంలో 20 గ్రామాలు, దిలావర్‌పూర్ మండలంలో 19 గ్రామాలు, సారంగాపూర్ మండలంలో 27 గ్రామాలు, నిర్మల్‌రూరల్ మండలంలో 25 గ్రామాలు, సోన్ మండలంలో 16 గ్రామాలు, లక్ష్మణచాంద మండలంలో 19 గ్రామాలు, అలాగే మామడ, పెంబి, ఖానాపూర్, కడెం పెద్దూర్, దస్తూరాబాద్, కుబీర్, ముథోల్, భైంసా, లోకేశ్వరం, కుంటాల మండలాల్లోని పలు గ్రామాలను నుడా పరిధిలోకి తీసుకువచ్చే విధంగా ప్రతిపాదనలు రూపొందించారు. వీటితో పాటు మరికొన్ని వార్డులు, మండలాలను కూడా నుడా పరిధిలోకి తీసుకురానున్నారు.

విస్తరించనున్న రియల్ ఎస్టేట్ రంగం

జిల్లాలో నుడా అమలు కాబోతున్నందున రియల్ ఎస్టేట్ రంగం మరింతగా విస్తరించనుందని అంటున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం అలాగే రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా అక్రమ లే అవుట్లను ఏర్పాటు చేసి అందులోని ప్లాట్లను అమాయకులకు ఇప్పటి వరకు అడ్డగోలుగా విక్రయిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో రోడ్లు, మురుగుకాలువల సమస్య ఏర్పడుతోంది. దీంతో పాటు చెరువులు, కాలువల పక్కనే లే అవుట్‌లు వేస్తుండడంతో కాలనీలన్ని ముంపుకు గురవుతున్నాయి. నుడా ఏర్పాటుతో ఇక ఎక్కడ కూడా అక్రమ లే అవుట్లు ఏర్పాటు చేసే అవకాశం ఉండదని అంటున్నారు. తప్పనిసరిగా నుడా అనుమతి ఉన్న వాటికే నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు లభిస్తాయని లేనట్లయితే నిర్మాణాల అనుమతులు లభించవు. ఇలాంటి కార్యకలాపాలన్ని ఇక నుంచి పకడ్బందీగా జరగనున్నాయి.

పల్లెలు, పట్టణాలకు మహర్దశ

నుడా ఏర్పాటు కానుండడంతో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు కేంద్ర ప్రభుత్వ నిధులు సైతం పెద్ద మొత్తంలో మంజూరవుతాయి. దీంతో నుడా పరిధిలో చేరిన పట్టణాలు, గ్రామాల రూపురేఖలు మారుతాయని అంటున్నారు. పెద్దమొత్తంలో నిధులు సమకూరనున్నందున రోడ్లు, డ్రైనేజీలు అలాగే విద్యుద్దీపాల ఏర్పాటు తాగునీటి సౌకర్యాలు ప్రణాళిక బద్దంగా కాలనీల నిర్మాణాలు, అనుమతులతో కూడిన రియల్ ఎస్టేట్ వెంచర్‌లు లాంటివి ఏర్పడే అవకాశం ఉంటుందని అంటున్నారు. దీంతో ప్లాట్లు కొనుగోలు చేసే వారికి గానీ నిర్మాణాలు చేపట్టే వారికి గానీ ఇక నుంచి ఎలాంటి ఆటంకాలు ఎదురుకావని చెబుతున్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో కూడా కొంతమంది ఇష్టానుసారంగా అక్రమ లే అవుట్‌లను ఏర్పాటు చేసి ప్లాట్లను అమాయకులకు అంటగడుతున్నటువంటి వ్యవహారాలు ఇక ముందు సాగబోవంటున్నారు. మొత్తానికి నుడాతో పల్లె, పట్టణాలకు మహర్ధశ పట్టబోనుందని అంటున్నారు.

చెరువు భూముల ఆక్రమణలకు ఇక చెక్

కాగా జిల్లాలోని అనేక చెరువు భూముల ఆక్రమణలు పెద్ద ఎత్తున సాగుతున్న సంగతి తెలిసిందే. అలాగే కందకాలు, కాలువలను సైతం కబ్జాదారులు ఆక్రమించి రియల్ ఎస్టేట్ వెంఛర్‌లను ఏర్పాటు చేస్తూనే ఉన్నారు. చెరువుల పక్కనే ఉన్న సర్వేనంబర్‌లతో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ భూములను సైతం కబ్జా చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. నుడా ఏర్పాటుతో ఇక నుంచి ఇలాంటి అక్రమ వ్యవహారాలకు చెక్ పడనుందని అంటున్నారు. చెరువులకు సంబంధించి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో ఎలాంటి నిర్మాణాలు జరగబోవంటున్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ల నిర్ధారణ జరగనుందని చెబుతున్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో ఉన్న భూములను నిషేధిత జాబితాలో చేర్చనున్నారు. ఆ భూములకు ఇక ఎలాంటి రిజిస్ట్రేషన్‌లు జరిగే అవకాశం ఉండదని చెబుతున్నారు. అలాగే ఇప్పటికే ఆక్రమణకు గురైన చెరువు భూములు, బఫర్ జోన్‌లో ఉన్న భూములకు సైతం రక్షణ కల్పించనున్నారు. దీనికి సంబంధించి ఇరిగేషన్ అధికారులు చెరువుల విస్తీర్ణాలను ఇప్పటికే నిర్ధారించి ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లను ఖరారు చేశారు. దీనికి సంబంధించి సర్వేనంబర్‌లను సైతం సంబంధిత రిజిస్ట్రేషన్ అధికారులకు అందించారు. బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్‌లలో ఉన్న సర్వే నంబర్‌ల భూములకు ఇక నుంచి రిజిస్ట్రేషన్‌లు జరిగే అవకాశం ఉండదు. అలాగే ఈ సర్వే నంబర్ భూముల్లో ఎట్టి పరిస్థితుల్లో కూడా నిర్మాణాలు జరగబోవంటున్నారు. మొత్తానికి నుడా అమలు కాబోతుండడంతో పర్యావరణానికి కూడా మేలు జరగనుందని అంటున్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో



భోజన తయారీ పరిశీలిస్తున్న డీఈవో

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ పట్టణ కేంద్రంలోని జుమ్మేరాత్‌పేట్ హైస్కూల్‌ను శనివారం డీఈవో రవీందర్‌రెడ్డి తనిఖీ చేశారు. సమ్మేటివ్ పరీక్షల నిర్వహణను పరిశీలించారు. వంటశాల సందర్శించి నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంచార్జి హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు దత్తురాం, మనోహర్, తదితరులున్నారు.

ఆదర్శ గ్రంథాలయాల నిర్వహణపై శిక్షణ

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో విద్యాశాఖ, రూమ్ టు రీడ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆదర్శ గ్రంథాలయాల నిర్వహణపై శనివారం ఉపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. డీఈవో రవీందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... ఒక్కో గ్రంథాలయంలో 700ల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలు పెంపొందించుకునేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. టైం టేబుల్‌లో గ్రంథాలయ పీరియడ్ కేటాయించాలన్నారు. ఏఎంవో నర్సయ్య, జిల్లా ఇన్‌చార్జి గోనె రవి, రవికుమార్, వినోద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ కుల సంఘాలతో సమావేశం

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర బీసీ కమిషన్ బృందం ఈ నెల 28న ఆదిలాబాద్ పర్యటన సందర్భంగా శనివారం నిర్మల్‌లో బీసీ కుల సంఘాలతో బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్ సమావేశం ఏర్పాటు చేశారు. చైర్మన్ నిరంజన్, సభ్యులు మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు జడ్పీ సమావేశ మందిరంలో అభిప్రాయాలు స్వీకరిస్తారని తెలిపారు. ఆయా సంఘ ప్రతినిధులు తమ అభిప్రాయాలు, సూచనలు లిఖిత పూర్వకంగా కమిషన్‌కు తెలియజేయవచ్చునని వారికి సూచించారు. రిజర్వేషన్లు, దామాషా తదితర వివరాలను నిర్దేశిత నమూనాలో సమర్పించాలని తెలిపారు. సహాయ అధికారి కే.సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఐక్య కార్యాచరణ సమితి ఏర్పాటు

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లా తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్లు, ఉపాధ్యాయులు కార్మిక సంఘాలతో ఐక్య కార్యాచరణ కమిటీ శనివారం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడు వెల్మల్ ప్రభా కర్ మాట్లాడుతూ... సమస్యల పరిష్కారానికి జేఏసీ ఆదేశాల ప్రకారం నిరం తరం చేసే పోరాటాల్లో పాల్గొనాలన్నారు. అధ్యక్షుడిగా అన్ని సంఘాలు బలపరిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

ఖానాపూర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : కడెం మండలంలోని కొలాంగూడ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 20 మంది విద్యార్థులకు శనివారం జడ్పీహెచ్‌ఎస్ లింగాపూర్‌కు చెందిన ఉపాధ్యాయుడు వాల్గోట్ కిషన్ ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొలాంగూడ విద్యార్థులు ఇబ్బంది పడకుండా వారికి కావలసిన స్టడీ మెటీరియల్‌ను భవిష్యత్తులో ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్ సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

సోన్ పీహెచ్‌సీని

సందర్శించిన రాష్ట్ర ప్రత్యేక అధికారి



రికార్డులను పరిశీలను పరిశీలిస్తున్న రాష్ట్ర ప్రత్యేక అధికారి మంజునాథ్

సోన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : సోన్ మండల కేంద్రం పీహెచ్‌సీని రాష్ట్ర ప్రత్యేక అధికారి (ఫార్మసీ విభాగం) మంజునాథ్ శనివారం సందర్శించారు. పీహెచ్‌సీలోని ఫార్మసీ విభాగంలోని అన్ని రికార్డ్స్, రిపోర్ట్స్‌ను పరిశీలించి, తనిఖీ చేయడం జరిగింది. అలాగే లాబొరేటరీ, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ విభాగాలను పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. రాజేందర్, పీవో ఎన్‌సీడీ డా. శ్రీనివాస్, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

అడెల్లి తండా వాసులకు

అవగాహన కల్పించిన అధికారులు

సారంగాపూర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలో గల తండాలలో గత రెండు రోజుల నుంచి చిరుత పులి సంచరిస్తున్న విషయాన్ని తెలుసుకున్న తండావాసులు భయాందోళనకు గురికావడంతో శనివారం తండాలలో నివసిస్తున్న ప్రజలకు అటవీశాఖ అధికారులు అవగాహన కల్పించారు. చిరుతపులి సంచరిస్తున్న ప్రదేశాలలో చిరుతపులిని పట్టుకోవడానికి డ్రోన్ కెమెరాలతో గాలింపు చర్యలు చేపట్టా మని అటవీప్రాంతంలో పులి సంచరిస్తున్న గుర్తులు కనిపించ లేవని తండావాసులు భయబ్రాంతులకు గురికావద్దని ధైర్యం చెప్పారు.

పద్మశ్రీ కనకరాజు మృతి తీరని లోటు

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : పద్మశ్రీ అవార్డు గ్రహీత, గుస్సాడీ నృత్య కళాకారుడు కనకరాజు మృతి తీరని లోటని డీసీసీ అధ్యక్షుడు కే.శ్రీహరిరావు అన్నారు. అనారోగ్యంతో ఆకస్మిక మృతి పట్ల శనివారం సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఆదివాసి సంస్కృతిని, గుస్సాడీ నృత్య విశిష్టతను దేశానికి తెలియజేశారన్నారు. ఆయన ప్రతిభను గుర్తించి కేంద్రం పద్మశ్రీ అవార్డు ప్రకటించి గౌరవించిందన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

కనకరాజు మృతికి ఆదివాసీ సంఘం సంతాపం

జిల్లా ఆదివాని గిరిజన సంఘం పద్మశ్రీ కనకరాజు మృతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించింది. శనివారం విడుదల చేసిన ప్రకటనలో జిల్లా అధ్యక్షుడు సిద్ధార్థ, కార్యదర్శి తొడసం శంభు కనకరాజు మృతి ఆదివాసీ సమాజానికి తీరని లోటన్నారు. గుస్సాడీ నృత్యానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో జన్మించడం విశేషమన్నారు. ఆయన మృతి ఆదివాసి సమాచానికి తీరని లోటన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. కనకరాజు ఆత్మకు శాంతి కలగాలని కోరారు.

మాల చెరువు గండి పూడ్చివేతకు నిధుల మంజూరు



దిలావర్‌పూర్, అక్టోబరు 26 : మండల కేంద్రానికి చెందిన మాలచెరువు గండి పూడ్చివేతకు నీటి పారుదల శాఖ నిధులు మంజూరు చేసింది. గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా మాల చెరువుకు గండి పడి నీరంతా వృధాగా పోయింది. దీంతో ఆయకట్టు రైతులు అధికారులను కలిసి గండి పూడ్చివేసి నీటి వృధాను అరికట్టాలని చేసిన విజ్ఞప్తి మేరకు రూ. 1.50 వేలు మంజూరైనట్లు నీటి పారుదల శాఖ ఇంజనీర్ గంగాధర్ తెలిపారు. మరమ్మతు పనులు కూడా ప్రారంభమైనట్లు తెలిపారు.

ఖానాపూర్‌లో 12వ తేదీ నుంచి వెంకన్న బ్రహ్మోత్సవాలు

- ఐదు రోజుల పాటు వేడుకల నిర్వహణ
- భక్తులకు ఎటువంటి ఇక్కట్లు కలగకుండా చర్యలు చేపడతాం
- మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం



ఆలయ ప్రాంగణంలో గోడ ప్రతులను విడుదల చేస్తున్న మున్సిపల్ చైర్మన్

ఖానాపూర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని పద్మావతి నగర్‌లో గల శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ 40వ బ్రహ్మోత్సవాలు వచ్చే నెల 12వ తేదీన ప్రారంభం కానున్నట్లు మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం తెలిపారు. ఈ మేరకు శనివారం లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల గోడ ప్రతులను విడుదల చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ... వచ్చే నెల 12వ తేదీ నుంచి ఐదు రోజులపాటు ఈ ఉత్సవ వేడుకలను నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. వచ్చే నెల 13వ తేదీన స్వామివారి కల్యాణం, 15వ తేదీన జాతర నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వచ్చే నెల 16వ తేదీన ఉదయం యజ్ఞం పూర్ణాహుతి సాయంత్రం నాగవల్లి ఏకాంత సేవ కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాల వేడుకలు ముగుస్తాయన్నారు. ఈ వేడుకలకు జిల్లా నలుమూలల నుండే కాకుండా పక్క జిల్లాలైన జగిత్యాల, నిజామాబాద్ నుంచి సైతం భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకోనున్న నేపథ్యంలో బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎటువంటి ఇక్కట్లు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కిషోర్ నాయక్, ఆలయ కమిటీ అధ్యక్షులు అడ్డగట్ల రాజన్న, ప్రధాన కార్యదర్శి నిమ్మల రమేష్, వేద పండితులు చక్రపాణి నరసింహా మూర్తి, యూత్ అధ్యక్షులు రామ్ అన్వేష్, ఆలయ కమిటీ సభ్యులు తుమ్మనపల్లి లక్ష్మణ్, లింగాల రాము, ఉషాకోలా సుధాకర్, రామ్ భీమన్న, లింగాల లక్ష్మణ్, లోకిని జాని, నడిమట్ల సురేష్, శేషాద్రి, చైతన్య ప్రణీధర్, శికారి శంకర్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులున్నారు.

ప్రజాసంక్షేమం కోసం పోలీసుల కృషి అభినందనీయం

- ఎస్పీ జానకీషర్మిల
- ఉత్సాహంగా పోలీసుల బైక్ ర్యాలీ



పోలీసుల బైక్ ర్యాలీ .. పాల్గొన్న ఎస్పీ

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సంక్షేమం, రక్షణ కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోలీసులు పనిచేస్తున్న తీరు అభినందనీయమని ఎస్పీ జానకి షర్మిల అన్నారు. శనివారం పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు సందర్భంగా పోలీసులు బైక్ ర్యాలీ నిర్వహించారు. మంచిర్యాల చౌరస్తా, బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఎస్పీ కార్యాలయంలోని అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... అమరుల త్యాగాలు స్మరిస్తూ ప్రతీ ఏటా పోలీసు ఫ్లాగ్‌డే నిర్వహించి నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు. భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్,సీఐలు గోపీనాథ్, నైలు, నవీన్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, మల్లేష్, రామకృష్ణ, రవీందర్, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ముథోల్ ఎమ్మెల్యే రాంరావు పటేల్



కుంటాల మండలం అంబకంటిలో
ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాంరావు పటేల్

నర్సాపూర్(జి), అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. శనివారం నర్సాపూర్ మండలం గొల్లమాడ, నందన్, చాక్‌పెల్లి, బూరుగుపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు సాగర్ పటేల్, లక్ష్మణ్ పటేల్, నరేష్ పటేల్, నజీర్, నిర్వాహకుడు సంతోష్ పటేల్ పాల్గొన్నారు.



చాక్‌పల్లిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

కుంటాల, అక్టోబర్, 26 : (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాంరావు పటేల్ అన్నారు. శనివారం మండలంలోని లింబా (కే), అంబకంటి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం, మాజీ ఎంపీటీసీ మధుకర్, పీఏసీఎస్ డైరెక్టర్ గజ్జారాం పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం



అర్జుమన్ అలీని సన్మానిస్తున్న నాయకులు

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అర్జుమన్ అలీని శనివారం మాజీ ఏఎంసీ చైర్మన్ చిలుక రమణ, మాజీ కౌన్సిలర్ ఏనుగుల ప్రవీణ్, దొంతుల రవి, ఆకుల మహేష్, నేరెళ్ల ప్రదీప్, పుప్పాల శ్రీను, చిన్ను, గణేష్ ఘనంగా సన్మానించారు.

విద్యుత్‌షాక్‌తో గేదే మృతి

తానూర్, అక్టోబరు 26 : మండలంలోని భోసి గ్రామంలో శనివారం విద్యుత్‌షాక్‌తో గేదే మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కార్గిల్ పెద్ద నర్సయ్య అనే రైతు యొక్క గేదే శనివారం మధ్యాహ్నం మేత మేస్తున్న క్రమంలో విద్యుత్ వయరు తగిలి కరెంట్‌షాక్‌తో అక్కడిక్కడే మృతి చెందింది. రూ. లక్ష వరకు నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. విద్యుత్ అధికారులు నష్టపరిహారం అందించాలని కోరారు.

ముథోల్ బంద్ సంపూర్ణం

- దోషులను కఠినంగా శిక్షించాలని తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న హిందూవాహిని, ఉత్సవ కమిటీ సభ్యులు

ముథోల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లో శనివారం హిందూవాహిని, ముథోల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ముథోల్ బంద్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా వ్యాపారస్తులు తమ దుకాణాలను మూసి బంద్‌ను పాటించారు. ఈ సందర్భంగా ముథోల్ ఉత్సవ కమిటీ, హిందూవాహిని ఆధ్వర్యంలో ముథోల్‌లోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి అనంతరం తహసీల్దార్ శ్రీకాంత్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. సికింద్రాబాద్‌లో ఇటీవల హిందువుల దేవతలను ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. హిందువుల ఆలయ పరిరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే హిందువుల దేవతల విగ్రహాలను ధ్వంసం చేసి హిందువుల మనోభావాలను కించ పరిచిన దుండగులను కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సీబీ సీఐడీకి అప్పజెప్పి ద్రోహులకు కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముథోల్ ఉత్సవ కమిటీ, హిందూవాహిని నాయకులు అధ్యక్షులు రోళ్ల రమేష్, గౌరవ అధ్యక్షులు సుదర్శన్, రాంకి, సాయిలు,